2. BABU NAYAK BANAVATHU, S/o.NAGYA NAYAK, aged about 29 years, Occ: Teacher, R/o. 4-4,, Chinthiryala,, Mellacheruvu,Suryapet District,TELANGANA.
3. VENKATESWARLU PINNELLI, S/o.SARAVAIAH, aged about 40 years, Occ: Teacher, R/o. 5-96, OPP;CHERLA POST,KARAMPUDI, HYDERBAD, TELANGANA.
4. KRISHNA NAIK MEGHAVATHU, S/o.RATTA NAIK M, aged about 31 years, Occ: Teacher, R/o. 2-821, SUGALI COLONY,CHILAKULRI PETA, GUNTUR DIST,A.P.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 191/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD..,
Piduguralla Branch
Represented by its, Legal Officer. **.......... Disputant**

A N D

SAIDULU POODURI & Other **......... Opponents**

To
1. SAIDULU POODURI, S/o. Satyanarayana, aged about: 0years, Occ: RTC Conductor, R/o. H.No.4-55, Narsimhapuram, Mothy Mandal, Nalgonda District.,T.G.
2. PRAVEEN KUMAR MANDATI, S/o.Yadagiri, aged about 40 years, Occ: RTC Conductor, R/o. H.No. 11-01, Polenigudem Village,Chilukuru Post, Bethavolu Mandal, Suryapet District.,TELANGANA.
3. SANJAYA GANDHI THUMMAKOMMA, S/o.Janaiah, aged about 37 years, Occ: RTC Conductor, R/o. H.No. 13-108/6/A, Huzurnagar Town & Mandal,Suryapet District.,TELANGANA.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 87 /2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer. **.......... Disputant**

A N D

BHASKARA RAO NARAVA & Other **......... Opponents**

To
1. BHASKARA RAO NARAVA, S/o. Ramu, aged about: 28years, Occ: SPF Constable-4689, R/o. PLOT NO 53 H.NO.6, 210 RNO 103 TRIVENINAGAR, BALAPUR, HYDERABAD.
2. KISHORE BABU BORRA, S/o.CHINNA RAO B, aged about 32 years, Occ: SPF Constable-3708, R/o. HNO 18-428, RAILWAY PETA GUDIVADA, JAGANADHAPURAM KRISHNA, KRISHNA DT,ANDHRA PRADESH.
3. SRINIVASULU BOJJAGANI, S/o.NIRANJAN B, aged about 41 years, Occ: SPF Constable-1904, R/o. 2-92/2, NEAR POST OFFICE LINGAL POST, MAHABOOB NAGAR,TELANGANA.
4. RAGHAVA RAO GOBERU, S/o.SREERAMA KRISHNA G, aged about 35 years, Occ: SPF Constable-3254, R/o. 6-1, GUTALA VI,POLAVARAM MD, WEST GODAVARI,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date:06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 78 /2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer. **.......... Disputant**

A N D

SRINIVAS ARE & Other **......... Opponents**

To
1. SRINIVAS ARE, S/o. Rajanna, aged about: 40years, Occ: Conistable, R/o. PLOT NO.202, CELEBRITY HOMES GAYATHRI NAGAR, SUCHITRA MEDCHAL PO, RANGAREDDY DT, T.G.
2. RAMANA PEDDY REDDY, S/o.MALLAIAH P, aged about 40 years, Occ: Head Conistable, R/o. 4-90, SRI NAGAR, SHAYAM PET,WARANGAL,TELANGANA.
3. SRINIVASU BOJJAGANI, S/o.NIRANJAN B, aged about 29 years, Occ: Head Conistable, R/o. NEAR POST OFFICE, LINGALVILLAGE, MAHABOOB NAGARDT, MAHABOOBNAGAR,TELANGANA.
4. RANJITH VUPPULA, S/o.RAJENDAR V, aged about 29 years, Occ: Head Conistable, R/o. 1-1-1584, KAZI PET, VENKATADRINAGAR, HANAMKONDA,TELANGANA.
5. ANIL SINGAMSETTI, S/o.PADMAKAR S, aged about 32 years, Occ: Conistable, R/o. 1-49/4, ANTARGAON, TAMSI KARANJI,ADILABAD,TELANGANA .
6. MOHAN PERUMALLA, S/o.VENKATAIAH P, aged about 31 years, Occ: Conistable, R/o. MARIPEDA, ABBAIPALEM, WARANGAL,WARANGALDT, TELANGANA.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

రిజర్వేషన్లకు ఎసరు పెడుతున్న బిజెపి

- ప్రజాసంఘాలు, కెవిపిఎస్ మహాధర్నాలో బివి రాఘవులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో బ్యూరో

దళిత, గిరిజనులపై ప్రభుత్వాల వివక్ష దుర్మార్గంగా ఉందని దళిత్ సోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ నాయకులు బివి రాఘవులు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ప్రజాసంఘాలు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో బిజెపి తొమ్మిదేండ్ల పాలనలో దళితులపై జరిగిన దాడులను నిరసిస్తూ..'రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ' అనే అంశంపై మహాధర్నా నిర్వహించాయి. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో రాఘవులు మాట్లాడుతూ.. దళిత, గిరిజనులను దొరలు, భూస్వాములు, అగ్రకుల పెత్తందార్లనుంచే కాకుండా.. పాలకుల నుంచి కూడా వివక్షకు గురవుతున్నారని చెప్పారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టిన పాలకులు వీరి అభివృద్ధి పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం వివక్ష కాకపోతే మరేంటని ప్రశ్నించారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి, ప్రణాళికాబద్ధంగా వారి అభివృద్ధికి కృషి చేయడం లేదని చెప్పారు. 16 శాతంగా ఉన్న ఎస్‌సి జనాభాకు ఏడు శాతం నిధులు కేటాయించి, అందులో మూడు శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని వివరించారు. ఫ్లైఓవర్లు, స్టేడియాలు తదితర నిర్మాణాల్లో దళితుల వాటా ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధి పట్ల ప్రభుత్వాలు ఇదే పద్ధతిని అనుసరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్థాయిలోనే దళిత, గిరిజనుల అభివృద్ధికి తోడ్పడే విధంగా సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. కుల వ్యవస్థ దేశాన్ని పట్టిపీడిస్తున్నదనీ, దాన్ని నాశనం చేయలన్నారు. యూనివర్సిటీల్లో సైతం ర్యాగింగ్ ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని గుర్తు చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ మాట్లాడుతూ దళితులను భూమికి దూరంగా ఉంచితే..వారిలో అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. భూస్వాములు, కార్పొరేట్ల దగ్గర భూమంతా కేంద్రీకరించబడి ఉందని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ.. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో దానికి భారీ కోతలు విధించిందని గుర్తుచేశారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆశయ్య మాట్లాడుతూ.. సేవా వృత్తులపై వివక్ష కొనసాగుతున్నదని చెప్పారు. దళితులు, గిరిజనులతోపాటు వృత్తిదారులపైనా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గిరిజన సంఘం అధ్యక్షులు ఎం ధర్మానాయక్ మాట్లాడుతూ.. గిరిజనులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ.. కేంద్రంలో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో గత తొమ్మిదేండ్లుగా బిజెపి పాలనలో దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై రెట్టింపు స్థాయిలో దాడులు పెరిగాయని చెప్పారు. మహాధర్నా సందర్భంగా 12 డిమాండ్లతో కూడిన పత్రాన్ని విడుదల చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం భవిష్యత్‌లో ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు ఏగొండ స్వామి, లక్ష్మి, డిబిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేశ్, జైభీమ్ మహాసేన అధ్యక్షులు మంచింటి అంజన్న, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సామేలు, ఏ మాణిక్యం, జి రాజు, పల్లేర్ల లలిత, సహాయ కార్యదర్శి కోట గోపి, బొట్ల శేఖర్, సోమారపు రవి పాల్గొన్నారు.



సంక్షోభాలకు పరిష్కార మార్గం మార్క్సిజమే

కారల్ మార్క్స్ 140 వర్ధంతిలో రాఘవులు

ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభాలు, వర్గ సంఘర్షణలు తీవ్రతరం అయ్యాయని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. వాటికి పరిష్కార మార్గం చూపెట్టడం మార్క్సిజం వల్లే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్క్స్ రచనలను మరింత అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. హైదరాబాద్‌లోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం కారల్ మార్క్స్ 140వ వర్ధంతి సభను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. మార్క్స్ చిత్రపటానికి రాఘవులు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో వర్గ సంఘర్షణలు నిరంతరం జరుగుతున్నా యన్నారు. ప్రపంచంపై మరింత పట్టు సాధించేందుకు అమెరికా యత్నిస్తోంద న్నారు. అందులో భాగంగానే ఉక్రెయిన్, రష్యాలను ఒంటరి చేసి లొంగదీసుకునేందుకు వాటి చుట్టూ ఉన్న దేశాలను వాడుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఉక్రెయిన్‌ను అడ్డం పెట్టుకుని విపరీత సహజవనరులున్న రష్యాను నాటో దళాల ద్వారా దెబ్బతీసేందుకు యత్నిస్తున్న తీరును వివరించారు. అన్ని అంశాల్లో మెరుగ్గా ఉన్న చైనాను సాంకేతికంగా దెబ్బకొట్టేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డిజి నర్సింహారావు, చుక్కరాములు, పాలడుగు భాస్కర్, టి సాగర్, అబ్బాస్ పాల్గొన్నారు.

కారల్ మార్క్స్ మార్గం వైపు ప్రపంచం
డిజి నర్సింహారావు

కారల్ మార్క్స్ ప్రతిపాదించిన మార్గాన్ని ప్రపంచం యావత్తు ఆచరించడానికి ప్రయత్నిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు అన్నారు. కారల్ మార్క్స్ 140వ వర్ధంతి సభ ఇసిఐఎల్‌లోని కమలానగర్ కార్యాలయంలో నిర్వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి డిజి నర్సింహారావు, సిపిఎం హైదరాబాద్ మాజీ కార్యదర్శి పిఎస్ఎన్‌మూర్తి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిజి నర్సింహారావు మాట్లాడుతూ.. కారల్ మార్క్స్ చనిపోయి 140 సంవత్సరాలు పూర్తయినా నేటికీ ఆయన రచనలు, సిద్ధాంతాలు ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయన్నారు. నేటికీ పెట్టుబడిదారీ విధానానికి, సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయం కారల్ మార్క్స్ పేర్కొన్న సోషలిజం ఒక్కటే సమాధానమని చెప్పారు.



దేశానికి ప్రమాదకరంగా బిజెపి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని, దేశానికి ప్రమాదకరంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మించిన సిపిఎం కార్యాలయ భవనాన్ని మంగళవారం కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డితో కలిసి తమ్మినేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తమ్మినేని మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం దేశానికి ప్రమాదకరంగా మారిందన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ.. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. తెలంగాణలోనూ అధికారం కోసం బిజెపి ప్రయత్నాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ నాయకులకు బలంగా పనిచేయాలని, వివిధ పార్టీల నాయకులను లొంగదీసుకోవాలని చెప్పారని, వారికి కాంట్రాక్టులు, డబ్బులు వంటి వాటిని ఇస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసిందన్నారు. రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వం గుట్టు, బండారం బయట పెట్టడానికి సిపిఎం 33 జిల్లాల్లో 15 రోజులపాటు జన చైతన్య యాత్ర నిర్వహిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న 'చలో ఢిల్లీ'కి తరలిరండి

- సిఐటియు అఖిల భారత అధ్యక్షులు హేమలత పిలుపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ ఐదో తేదీన ఢిల్లీలో తలపెట్టిన మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ హేమలత పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నదని, అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వరంగ బ్యాంకులు, ఎల్ఐసి లాంటి అనేక సంస్థల ద్వారా లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. కార్పొరేట్లకు పన్నులు తగ్గించి సామాన్యులపై గ్యాస్, పెట్రోల్, నిత్యావసరాల ధరలు పెంచి భారాలు మోపడం దుర్మార్గమన్నారు. పంటకు గిట్టుబాటు ధరలు, రుణమాఫీ చేయకపోవడంతో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్‌లతో పూర్తిగా హరిస్తోందన్నారు. విద్యుత్ సవరణ చట్టం వల్ల సామాన్యులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య ప్రసంగించారు.

త్రిపుర కార్మికోద్యమానికి సంఘీభావం

త్రిపురలో బిజెపి గెలిచిన తరువాత వామపక్షాల, కార్మిక, ప్రజా సంఘాల కార్యకర్తలపై దాడులు చేస్తూ కార్యాలయాలను ధ్వంసం చేయడాన్ని సిఐటియు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. త్రిపుర కార్మికోద్యమానికి సంఘీభావం తెలిపింది. రాష్ట్ర కమిటీ తరపున రూ.2 లక్షలు సంఘీభావ నిధిని అఖిల భారత అధ్యక్షులు హేమలతకి అందజేసింది.

48 గంటల్లో నివేదిక సమర్పించాలి

- టిఎస్‌పిఎస్‌సికి రాజ్ భవన్ లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిఎస్‌పిఎస్‌షి నిర్వహించిన, నిర్వహించాల్సిన నియామక పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై 48 గంటల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని రాజ్ భవన్ కోరింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ఆదేశాల మేరకు రాజ్ భవన్ కార్యాలయం మంగళవారం టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శికి లేఖ రాసింది. సమగ్ర విచారణకు ఆదేశించి, నివేదిక సమర్పించాలని తెలిపింది.

ఎల్ఐసి జోనల్ మేనేజర్‌గా శామ్‌సుందర్ బాధ్యతలు



హైదరాబాద్: ఎల్ఐసి ఆఫ్ ఇండియా సౌత్ సెంట్రల్ జోన్ హెడ్‌గా ఎల్‌కె శామ్‌సుందర్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇకపై ఆయన ఈ జోనల్ మేనేజర్‌గా కొనసాగనున్నారు. ఇదివరకూ ఆయన సికింద్రాబాద్ జోర్హాట్ డివిజన్లకు డివిజనల్ మేనేజర్‌గా పని చేసిన అనుభవం ఉంది. జోనల్ ట్రెయినింగ్ సెంటర్, హైదరాబాద్‌కు డైరెక్టర్‌గా, ముంబయి కార్యాలయంలో కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేశారు. దాదాపు 35 ఏళ్లుగా బీమా రంగంలో వివిధ హోదాల్లో సేవలందిస్తూ ఉన్నారు. సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. వైద్య బీమాలో ఆయన డిప్లమా చేశారు.

బండి సంజయ్‌కి నోటీసులు

- వ్యక్తిగత విచారణకు హాజరు కావాలి: రాష్ట్ర మహిళా కమిషన్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సోమవారం నోటీసులు జారీ చేసింది. మార్చి 15న ఉదయం 11 గంటలకు కమిషన్ ఎదుట హాజరుకావాలని సంజయ్‌కి సూచించింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్ ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. ఆయన చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. మహిళా కమిషన్ ముందు హాజరుకాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఉన్న నేపథ్యంలో 15న విచారణకు హాజరుకాలేనని బండి సంజయ్‌కుమార్ మహిళా కమిషన్‌కు లేఖ రాశారు. ఈ నెల 18న సమయమిస్తే ఆ రోజు విచారణకు హాజరవుతానని తెలిపారు.

విజయరామారావుకు సిఎం నివాళులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి కె విజయరామారావు భౌతిక కాయానికి సిఎం కెసిఆర్ పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు. మంగళవారం ఆయన నివాసానికి వెళ్లిన సిఎం... విజయరామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇంటి పెద్దను కోల్పోయిన వారిని ఓదార్చారు. అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిఎం ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీలు మధుసూధనా చారి, కడియం శ్రీహరి, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రవణ్ కుమార్ రెడ్డి, డిజిపి అంజనీ కుమార్, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో రాజ్‌భవన్

- కాంగ్రెస్ పిలుపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఏఐసిసి ఆదేశాలమేరకు ఈనెల 13న చలో రాజ్‌భవన్ నిర్వహించాల్సి ఉందనీ, అదే రోజు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉండటంతో ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇళ్ల హామీని నిలబెట్టుకోండి..

- లేకుంటే ఆక్రమించిన స్థలాల్లో నిర్మాణం చేపడతాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు చేసిన వాగ్దానం మేరకు అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని, లేకపోతే పోరాటాల ద్వారా ఆక్రమించుకున్న స్థలాల్లోనే ఇళ్ల నిర్మాణం చేపడతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ హెచ్చరించారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను రియల్టర్లు ఆక్రమించుకుంటే చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారిక యంత్రాంగం.. పేదలు తల దాచుకునేందుకు గుప్పెడు జాగా అడిగితే పూర్తి నిర్బంధం ప్రదర్శిస్తోందని విమర్శించారు. నెహ్రూనగర్ గ్రామంలో గుడిసెలు వేసుకున్న పేదలకు భరోసా కల్పించారు. ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని దీమానిచ్చారు.

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూనగర్ గ్రామంలో పేదలు వేసుకున్న గుడిసెలను సాగర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన, గృహలక్ష్మి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు పేదల గుడిసెల జోలికి రావొద్దని హెచ్చరించారు. దమ్ముంటే ప్రభుత్వ భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వాటిని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీనిచ్చినట్టుగా పేదల ఇళ్ల నిర్మాణానికి రూ.ఐదు లక్షల ఆర్థికసాయం చేయాలని కోరారు. ఇక జిల్లాలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు తాళాలు వేయడంపై విస్మయం వ్యక్తం చేశారు. తక్షణమే అర్హులైన పేదలకు ఆ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. నగరాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించడంపై నిషేధం విధిస్తూ తెచ్చిన ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్(ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. సర్కారు ఓ వైపు బహుళ జాతి కంపెనీలకు ప్రభుత్వమే భూములను సేకరించి భూబ్యాంక్ ఏర్పాటు చేస్తోందని, మరోవైపు పేదలకు ఇవ్వాలంటే భూములు లేవని చెబుతోందని వాపోయారు. కోనేరు రంగారావు కమిటీ.. పెత్తందారులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను బయటికి తీస్తే ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమిని ఇవ్వొచ్చని నివేదించిందని, కానీ ఆ నివేదికను బయటకు రాకుండా సర్కారు తొక్కి పెట్టిందని ఆరోపించారు. దీన్ని బట్టి సర్కారుకు పేదలపై ఉన్న ప్రేమను అర్థం చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, గుడిసె వాసులు పాల్గొన్నారు.



BEFORE THE CHAIRMAN, M.V.ACT-CUM-II ADDL.CHIEF JUDGE
CITY CIVIL COURTS
AT :: HYDERABAD
O.P.No. 105 OF 2021

Between:-
M. Manjula & Others ... Petitioners
AND
Sanganolla Gopal & Others ...Respondents

To
Talari Anand S/o.Chandraiah,aged about 38 Years, Occ: Auto Rickshaw Driver, R/o.1-49, Kothapally Village, Shankarpally Mandal, Ranga Reddy Dist. (Driver of TATA Ace Motor Cab No.AP-23-TV-0240) ...R3

NOTICE

Please take notice that the above OP.No.105 of 2021 is filed against you and others for grant of compensation and the above case is posted for your appearance on **03-04-2023** at **10.30** a.m. in person or by an Advocate, failing which the case will be decided on merits in your absence.

// BY ORDER OF THE COURT //
G. GOWRI SHANKER,
Advocate
16-2-147/38, Anand Nagar, Malakpet, Hyderabad-500 036, T.S.
Cell # 9246533756

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE
CITY CIVIL COURTS
AT :: HYDERABAD
Original Suit No.245 of 2014

Between:
Smt. C.Pushpa Yadav. ... Petitioner/Plaintiff
AND
Sri M. Sanjeeva Reddy and others. ... Respondents/Defendants

To,
Smt. Surekha Reddy, W/o Sriram Reddy & D/o Late M. Narender Reddy, aged about 37 yrs, Occ: Housewife, R/o. H.No.12-2-425, Priya Colony, Gudimalkapur, Hyderabad- 500 028. ...(Defendant No.23)

WHEREAS, the Suit in O.S.No.245 of 2014 has instituted by the above named Plaintiff for perpetual injunction before the aforementioned Hon'ble Court and though the Hon'ble Court sent Summons many a times, you have failed to appear before the Hon'ble Court in the said Original Suit. Then, the Hon'ble Court directed substitute service of summons by way of paper publication. Hence, this publication in lieu of substitute service of summons. Therefore, your arrayed as Defendant 23, are hereby required to appear in the Suit in O.S.No.245 of 2014 before the Hon'ble XVII Additional Senior Civil Judge, City Civil Courts, Hyderabad, either in person or through authorised Advocate, on 17th day of March 2023, at 10.30 a.m., as otherwise the said Suit would be adjudicated in accordance with law in your absence.

(By Order of the Hon'ble XVII Additional Senior Civil Judge, City Civil Courts,Hyderabad)
Sd/- For **M/s. B.SHASHIDHAR,**
Advocates.
COUNSEL FOR THE PLAINTIF

మతోన్మాద బిజెపిని ప్రతిఘటించండి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మతోన్మాద బిజెపి ఫాసిస్టు కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ నెల 17 నుంచి సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని, 17న మానుకోటలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబాబాద్‌లోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తొమ్మిదేళ్లుగా దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీ అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమ, వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. బయ్యారం ఉక్కు ఖనిజంలో నాణ్యత లేదని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఉక్కు పరిశ్రమ నిర్మిస్తే దళిత, గిరిజన ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని అన్నారు. పూర్తిగా గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్ జిల్లాలో కనీసం గిరిజన యూనివర్సిటీ కూడా నోచుకోలేదని అన్నారు. 2014లో రూ.1700 కోట్లు ఉన్న అదానీ ఆదాయం ఇప్పుడు రూ.16లక్షల కోట్లకు పెరగడానికి మోడీ కార్పొరేట్ విధానాలే కారణమని తెలిపారు. ఆదానీ మూలంగా ఎస్‌బిఐ, ఎల్ఐసి లాంటి ప్రభుత్వ సంస్థలు మునిగిపోయే పరిస్థితికి వచ్చిందని ఆరోపించారు. దేశంలో ధరల పెరుగుదల, గ్యాస్, పెట్రోల్ ధరలు, నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశానంటుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తుల తగ్గించి మధ్యతరగతి ఉద్యోగుల ఆదాయ పన్నును పెంచారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి తొమ్మిదేళ్లలో 1800 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు సంస్థల్లో ఉన్న బ్లాక్ మనీని తీసుకుని వచ్చి ప్రతి ఒక్క నిరుపేద బ్యాంక్ అకౌంట్‌లో రూ.15 లక్షలు ఇస్తానని చెప్పి పదిహేను రూపాయలైనా వేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారం కోసం బిజెపి నేతలు గోతి కాడి నక్కలాగా కూర్చున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే దేశ సంపద రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మతోన్మాద శక్తులైన బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా ప్రజలను చైతన్యం చేయడం కోసం సిపిఎం నిర్వహించే జన చైతన్య ప్రజా యాత్ర ఈ నెల 17న వరంగల్‌లో ప్రారంభమవుతుందని తెలిపారు. 17న ఉదయం పది గంటలకు వరంగల్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని తెలిపారు. అదేరోజు వెయ్యి ద్విచక్ర వాహనాలతో మానుకోటకు జాత చేరుకుంటుందని, సాయంత్రం ఐదు గంటలకు తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని తెలిపారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి లక్ష్యంగా సిపిఎం నిరంతరం పోరాడుతుందని తెలిపారు బిజెపిని కట్టడి చేసి ప్రజల్లో ఒంటరి చేసి ఓడించడమే లక్ష్యంగా ప్రజలను చైతన్యం చేస్తామని అన్నారు. విలేకరుల సమావేశంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునగంటి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



వేగంగా ఉద్యోగ నియామకాలు

- ఆగస్టులోగా వైద్యశాఖలో, సెప్టెంబర్‌లోగా గురుకుల పాఠశాలల్లో...
- 20 వేల పోస్టుల భర్తీ చేయాలి
- సిఎస్ శాంతికుమారి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని వివిధ శాఖల ఉద్యోగ నియామకాల పురోగతిని తెలిపేందుకు ప్రత్యేకంగా డాష్ బోర్డును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. నియామకాలపై మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కె భవన్‌లో ఆమె ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిఎడి కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక శాఖ కార్యదర్శులు టికె శ్రీదేవి, రోనాల్డ్ రోస్, హెచ్ఆర్ఎం అండ్ సర్వీసెస్ సీనియర్ కన్సల్టెంట్ శివశంకర్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్, తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వివి శ్రీనివాస రావు, యూనివర్సిటీ కామన్ బోర్డు చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ, ఇప్పటి వరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 17,285 ఉద్యోగాలకు సంబంధించి 17 నోటిఫికేషన్లు విడుదలైనట్టు తెలిపారు. మెడికల్, హెల్త్ సర్వీస్ బోర్డు ద్వారా ఆగస్టులోగా దాదాపు పది వేల వివిధ స్థాయిల్లోని ఉద్యోగ ఖాళీలను నింపనున్నట్టు తెలిపారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా మొత్తం పది వేల పోస్టులకు సెప్టెంబర్‌లోగా నియామక ప్రక్రియ పూర్తి చేయనున్నట్టు శాంతి కుమారి స్పష్టం చేశారు. ఉద్యోగాల నియమాకాల ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకుని సర్వీసు అంశాలు, రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ల అంశాల్లో కొన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించి ఆయా ఉద్యోగ ఖాళీలను నోటిఫై చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు.

కొన్ని నోటిఫికేషన్లకు ప్రాథమిక పరీక్షలూ పూర్తి చేశామని అధికారులు ఈ సందర్భంగా సీఎస్‌కు వివరించారు. గ్రూప్ 2 ,3 ,4 నోటిఫికేషన్లకు సంబంధించి జూలైలోగా రాత పరీక్షలు పూర్తి చేస్తామని అధికారులు పేర్కొన్నారు. నవంబర్ వరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ కానున్న అన్ని నోటిఫికేషన్లకు సంబంధించి రాత పరీక్షలు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా 17,516 పోస్టులకు నోటిఫికేషన్ జారి చేయగా ఇప్పటికే ప్రాథమిక పరీక్షలు పూర్తి చేశామని, ఏప్రిల్‌లో రాత పరీక్షలు పూర్తి చేసి, సెప్టెంబర్‌లోగా నియామకాలు చేపడతామని చెప్పారు.